కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి

ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ




క్యూఆర్‌కోడ్ పోస్టర్లను విడుదల చేస్తున్న ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, సమావేశానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు

బద్వేలు అర్బన్ : ఎన్నికల సమయంలో ఆచరణకు సాధ్యం కాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక హామీలను అమలు చేయకుండా చంద్రబాబు చేస్తున్న మోసాన్ని ప్రశ్నించాల్సిన సమయం ఆసన్న మైందని ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. శనివారం నెల్లూరు రోడ్డులోని వెంకటేశ్వర ఫంక్షన్‌హాలులో నిర్వహించిన బద్వేలు మున్సిపాలిటీ విస్తృతస్థాయి సమావేశంలో రీకాలిం గ్ చంద్రబాబుస్ మేనిఫెస్టో – బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యాచరణపై నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ 14 నెలల పాలనలో ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలుకు నోచుకోలేదని అన్నారు. తల్లికి వందనం, ఉచిత గ్యాస్ వంటి పథకాలు ఇచ్చామని కూటమి నేతలు గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ అవి పూర్తిస్థాయిలో అర్హులకు అందలేదని అన్నారు. మంచి చేస్తారేమోనన్న ఆశతో నమ్మి ఓట్లేసిన ప్రజల ఆకాంక్షలకు కూటమి ప్రభుత్వం తూట్లు పొడిచిందని అన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో కులం, మతం, పార్టీ చూడకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అం దజేశారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీలను, సంక్షే మాన్ని గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వం ప్రశ్నిం చే వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెడుతూ వేధింపులకు గురి చేస్తోందని, వాటన్నింటిని సమష్టిగా ఎదుర్కొం టామని అన్నారు. కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించి రుజువు చేయాల్సిన అవసరం వైఎస్సార్‌సీపీ శ్రేణు లపై ఉందని, ఇందులో భాగంగా త్వరలో ప్రారం భం కానున్న బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి చంద్ర బాబు ఇచ్చిన హామీలు మీ ఇంటికి చేరాయా లేదా అని అడగడంతో పాటు క్యూఆర్‌కోడ్ స్కాన్ చేయిం చి కూటమి పాలనలో ప్రజలు ఎంతమేర నష్ట పోయారో వివరించాలని పార్టీ శ్రేణులకు పిలుపుని చ్చారు. తొలుత దివంగత మహానేత వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ క్యూఆర్‌కోడ్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్ర మంలో వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవసానిఆదిత్యరెడ్డి, వైఎస్సార్ సీపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు సుందర్‌రామిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, మాజీ కుడా చైర్మన్ గురుమోహన్, మున్సిపల్ వైస్‌చైర్మన్ సాయి క్రిష్ణ, వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల రాష్ట్ర, జిల్లా నాయకులు బంగారుశీనయ్య, యద్దారెడ్డి, తోటనాగేశ్వర్‌రావు, రమేష్‌బాబు, అల్లాబకాష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పుత్తాశ్రీరాములు, మాజీ వైస్‌చైర్మన్ నాగసుబ్బారెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఇన్‌చార్జిలు, ముఖ్యనేతలు పాల్గొన్నారు.

అంతరిక్ష విజ్ఞానంపై ఆసక్తి పెంపొందించుకోవాలి



మాట్లాడుతున్న డీఈఓ షంషుద్దీన్

ప్రొద్దుటూరు కల్చరల్ : విద్యార్థులు అంతరిక్ష విజ్ఞానం పై ఆసక్తిని పెంపొందించు కోవాలని సైన్స్ సిటీ సీఈఓ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్‌లో సమగ్రశిక్షా అభియాన్, సైన్స్‌సిటీ ఆధ్వర్యంలో ఒక రోజు స్పేస్ ఎడ్యూకేషన్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథం అలవరచుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైన్స్ అండ్ టెక్నాలజీపై విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు టెక్నాలజీ రంగంలో సమగ్రాభివృద్ధిని ప్రోత్సహించే ఉద్దేశంతో ఆంధ్రప్ర దేశ్ సైన్స్ సిటీ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింద న్నారు. ఇస్రో ప్రయోగించిన అంతరిక్ష మిషన్లు, ఉప గ్రహాల రాకెట్లు, భారతదేశం సాధించిన విజయాల గురించి వివరించారు. డీఈఓ షంషుద్దీన్ మాట్లా డుతూ విద్యార్థులకు అంతరిక్ష విజ్ఞానాన్ని ప్రయోగా త్మకంగా, ఆకర్షణీయంగా ప్రదర్శనల ద్వారా పరి చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో అలవరచుకుని అబ్దుల్ కలాం వలే శాస్త్రవేత్తలుగా ఎదిగి నూతన ఆవిష్కరణలు చేయాలని ఆకాంక్షించారు. స్పాన్సర్ ఒంటేరు శ్రీనివా సులరెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరులో స్పేస్ క్యాంప్ నిర్వహించడం అభినందనీయమన్నారు. 8, 9, 10వ తరగతి విద్యార్థులకు డ్రోన్ ఆపరేటింగ్, అసెంబుల్ ఫిట్టింగ్, టెలిస్కోప్ వాచింగ్, ఆన్‌లైన్ టెలిస్కోప్, త్రీడీ మువీ వాచింగ్, రాకెట్ పార్ట్స్, ప్రయోగించే విధానం, రోబోట్ పనితీరు, స్పేస్‌లాంచ్ వెహికల్ మాడల్ పని తీరు వివరించారు. విద్యార్థులకు స్పేస్‌పై క్విజ్ కాం పిటీషన్‌లను నిర్వహించారు. ముస్కాల్ తరఫున విద్యార్థులకు సర్టిఫికేట్‌లను అందచేశారు. ముస్కాన్ సీఈఓ ప్రనేష్ దేబనాథ్, సమగ్రశిక్షా అభియాన్ ఏపీసీ నిత్యానందరాజు, ఉపవిద్యా శాఖాధికారులు మీనాక్షి, రాజగోపాల్‌రెడ్డి, ఎంఈఓలు సావిత్రమ్మ, శోభారాణి, సైన్స్ సిటీ కో ఆర్డినేటర్ శ్రీకాంత్, కార్యక్రమ కో ఆర్డినే టర్ విజయమోహన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు గీత, ఏఎంఓ వీరేంద్ర, డీఎస్ఓ ఎబినేజర్, రెహమాన్, సుబ్బానాయుడు తదితరులు పాల్గొన్నారు.

పుట్టాపై ఆరోపణలకు సమాధానమేదీ?



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు ఎంఆర్ఎఫ్ సుబ్బయ్య

మైదుకూరు : తమ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే శెట్టి పల్లె రఘురామిరెడ్డి చేసిన ఆరోపణలపై ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సమాధానం ఇవ్వకుండా తప్పుదోవ పట్టించే ఆరోపణలు, విమర్శలు చేస్తు న్నారని వైఎస్సార్‌సీపీ మున్సిపల్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఎంఆర్ఎఫ్ సుబ్బయ్య విమర్శించారు. వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఆయన శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టోపై పార్టీ కార్యాలయంలో జరి గిన సమావేశంలో విలేకరులు అడిగిన దానిపై ఆయన స్పందిస్తూ స్థానిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జెండా ఎగ రేస్తుందని మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారని గుర్తు చేశారు. పుట్టా సుధాకర్ యాదవ్ వైఎస్సార్‌సీ పీపై విమర్శలు చేస్తూ పార్టీల విషయాన్ని పక్కదోవ పట్టించారని అన్నారు. రఘురామిరెడ్డిపై అవినీతి ఆరోపణలు చేశారని తెలిపారు. తనపై చేసిన ఆరో పణలపై రఘురామిరెడ్డి స్పందిస్తూ గురువారం పుట్టా అవినీతి చిట్టాను విప్పారని అన్నారు. అసైన్‌మెంట్ కమిటీ అనుమతి లేకుండానే పుట్టా సోదరుడు ప్రభుత్వ భూములను పొందడం.. అవినీతి ఆరోపణ లపై మైదుకూరు నుంచి బదిలీ అయిన ఏఈ నిరంజన్ రెడ్డిని సిఫారసు చేసి మళ్లీ మున్సిపల్ ఏఈగా నియమించడంపై రఘురామిరెడ్డి ఆరోపణలు చేయగా పుట్టా సుధాకర్ యాదవ్ సమాధానం ఇవ్వ కుండా దాటవేత ధోరణితో మాట్లాడారని విమర్శిం చారు. మున్సిపల్ చైర్మన్ చంద్రపై అవిశ్వాసం పెట్టా లన్న రఘురామిరెడ్డి సూచనను అర్థం చేసుకోకుండా మున్సిపల్ ఎన్నికల్లో రౌడీయిజం చేసి చైర్మన్ పదవిని సంపాదించారని ఎమ్మెల్యే ఆరోపించడం శోచనీయమ న్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మహబూబ్ షరీఫ్ మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ పదవి కోసం తన వద్ద మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి రూ.2.5 కోట్లు తీసుకున్నారని చైర్మన్ చంద్ర ఆరోపించడం హాస్యా స్పదమన్నారు. ఇదే చైర్మన్ వైఎస్సార్‌సీపీలో ఉన్న ప్పుడు మూడేళ్ల కిందట చైర్మన్ పదవి కోసం తాను రఘురామిరెడ్డికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని కావాలంటే పెద్దమ్మ తల్లి వద్ద ప్రమాణం చేస్తా నన్నారు. ఇప్పుడేమో తన వద్ద రఘురామిరెడ్డి డబ్బు తీసుకున్నారని ఆరోపిస్తున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు నేట్లపల్లె శివరామ్, కేపీ లింగన్న, భరత్ కుమార్‌రెడ్డి, ఏసీకే రమణ, పిల్లి నాగయ్య, బీఎస్ కిట్టు పాల్గొన్నారు.

గ్రామ కమిటీల ఏర్పాటుకు ఎమ్మార్పీఎస్ నిర్ణయం

మైదుకూరు : ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ ఇతర అను బంధ సంఘాలకు గ్రామ గ్రామాన కమిటీలను ఏర్పాటు చేయాలని మైదుకూరులో శనివారం జరి గిన సమితి జిల్లా సమావేశంలో నిర్ణయించారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులను, జిల్లా, నియోజకవర్గాలు, మండలాల ఇన్‌చార్జిలను నియమించారు. నెల రోజుల్లో గ్రామ కమిటీలను ఏర్పాటు చేయాలని నియోజకవర్గ మండల ఇన్‌చా ర్జీలకు జిల్లా అధ్యక్షుడు మానికింది వెంకటేష్, నాయకుడు గుండాల ఈశ్వరయ్య సూచించారు. సమావేశంలో రాజు మాదిగ, జయచంద్ర మాదిగ, ఓబన్న మాదిగ, జీవన్ మాదిగ, ఎంఈఎఫ్ మండల అధ్యక్షుడు నారు సురేష్ మాదిగ, గోపాల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారుల అవినీతిపై విచారణ జరపాలి

బ్రహ్మంగారిమఠం : జాతీయ రహదారులు ఎన్ హెచ్ 67, గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులలో భూములు కోల్పోయిన రైతులకు సరైన న్యాయం చేయని రెవెన్యూ అధికారుల అవినీతిపై విచారణ జర పాలని సీపీఐ మండల కార్యదిర్శ పెదుల్లపల్లె ప్రభా కర్ డిమాండ్ చేశారు. శనివారం బి.మఠంలో విలేక రుల సమావేశంలో ప్రభాకర్ మాట్లాడుతూ బద్వేల్, మైదుకూరు రోడ్డులో రేకలకుంట పంచా యతీ, నాగిశెట్టిపల్లె పంచాయతీ, పోరుమామిళ్ళ– మైదుకూరు రోడ్డులో మల్లేపల్లె, ముదుమాల, పం చాయతీలో జాతీయ రహదారులు ఏర్పాటు చేస్తు న్నారు. ఈ రహదారులలో భూములు కేటాయిం పులో బి.మఠం రెవెన్యూ అధికారులు, రోడ్డు విస్త రణ అధికారులు తప్పుడు పత్రాలతో ప్రభుత్వ నిధులు కొల్లగొట్టినట్లు తెలిసిందన్నారు. డీపీఆర్ ప్రకారం ఎక్కడా అధికారులు రోడ్డు వేయలేద న్నారు. కేవలం డబ్బులు ఇచ్చినవారికి మాత్రం రోడ్డు లేకుండా వారికి రోడ్డులో ఇల్లు, స్థలాలు, పోయినట్లు రెవెన్యూ అధికారులు తప్పుడు ధ్రువ పత్రాలు ఎన్‌హెచ్ అధికారులకు ఇచ్చి అధికంగా డబ్బులు వసూలు చేయడంలో రెవెన్యూ అధి కారులు చేతివాటం చూపించారని ఆరోపించారు. జాతీయ రహదారుల భూములపై జిల్లా అధికా రులు బ్రహ్మంగారిమఠం రెవెన్యూ అధికారులపై సమగ్రమైన విచారణ చేపట్టాలన్నారు. కార్యక్రమం లో శివనాగేంద్ర, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికులను రెగ్యులర్ చేయాలి



యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ

ప్రొద్దుటూరు : స్థానిక మార్కెట్ యార్డులో శనివారం యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూని యన్ ఆధ్వర్యంలో రూరల్ విద్యుత్ కాంట్రాక్టు కార్మి కుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రొద్దుటూరు రూరల్ సబ్ డివిజన్ నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా లెనిన్ బాబు, గౌరవ సలహాదారుడుగా పోలయ్య, అధ్యక్షు లుగా లక్ష్మీనారాయణ, కార్యదర్శిగా నాగేషయ్య, కోశాధికారిగా బాలసుబ్బయ్య, వర్కింగ్ ప్రెసిడెం ట్‌గా విజయ్ విక్టర్, ఉపాధ్యక్షులుగా రామాంజనే యులురెడ్డి, శ్యామ్, శ్రవణ్, దిలీప్, నరసింహారెడ్డి, సహాయ కార్యదర్శిగా నిరంజన్‌రెడ్డి, కమిటీ సభ్యులు శ్రీకాంత్, రమణ, హరినాథ్‌రెడ్డి, శ్రీనివాసులు, సం జీవరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీఐ టీయూ జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాసులరెడ్డి, యునై టెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(సీ ఐటీయూసీ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లా డుతూ విద్యుత్ కార్మికులను ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్ కింద రూ.10లక్షలు ఇవ్వాలని, కొత్త ఆపరేటర్లందరికి పాత ఆపరేటర్లతో సమానంగా జీతాలు ఇవ్వాలని పేర్కొన్నారు. ఆగస్టు 7న చలో విద్యుత్ సౌదా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. నాగ శేషయ్య, యూనియన్ డివిజన్ కార్య దర్శి బాబు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

మైదుకూరు : ఈనెల 22 నుంచి జరిగే సీపీఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ నాయకులు కోరారు. శనివారం మైదుకూరులో సీపీఐ నియోజకవర్గ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్య వర్గ సభ్యులు నాగసుబ్బారెడ్డి, పి.శ్రీరాములు మాట్లాడుతూ సీపీఐ 25వ వైఎస్సార్ కడప జిల్లా మహాసభలు ఈనెల 22, 23, 24 తేదీలలో బద్వేలు పట్టణంలో జరుగుచున్నాయని తెలిపారు. 22న సాయంత్రం 4 గంటలకు బహిరంగ సభ ఉంటుం దని పేర్కొన్నారు. బహిరంగ సభలో ప్రధాన వక్తలుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఓబులేసు, జి.ఈ శ్వరయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివారెడ్డి పాల్గొం టారన్నారు. జిల్లా నలుమూలల నుండి వేలాది మంది తరలివచ్చి ఈ బహిరంగ సభను జయ ప్రదం చేయాలని కోరారు. సీపీఐ నియోజకవర్గ నాయకులు ఏపీ శివరామ్, పోతిరెడ్డి భాస్కర్, ఎస్. షావల్లి, మైదుకూరు పట్టణ కార్యదర్శి డి.సుబ్బరా యుడు, బి.పీరయ్య పాల్గొన్నారు.

క్లుప్తంగా

21న విస్తృతస్థాయి సమావేశం

గోపవరం : బాబు ష్యూరిటీ మోసం గ్యారెం టీపై ఈ నెల 21వ తేదీన గోపవరం మండలా నికి సంబంధించి వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 21వ తేదీ మధ్యాహ్నం 3–30 గంట లకు బద్వేలు పట్టణం నెల్లూరు రోడ్డులోని వెం కటేశ్వర కల్యాణ మండపంలో ఈ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశా నికి ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్యరెడ్డి హాజర వుతారని, ఈ సమావేశానికి స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు తొలగింపు

కాశినాయన : మండలంలోని నాయునిపల్లె రెవెన్యూ పొలంలోని 129, 130 సర్వేనం బర్లలోని ప్రభుత్వ, అటవీ భూములను కొంత మంది రైతులు అక్రమంగా సాగు చేసుకుంటు న్నారు. ఈ భూములను గత రెండు రోజుల క్రితం బద్వేలు ఆర్డీఓ చంద్రమోహన్ పరిశీలిం చి అనధికారికంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను తొలగించాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో శనివారం ట్రాన్స్‌కో అధికా రులు అక్కడ ఏర్పాటు చేసిన ఆరు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను తొలగించి నరసాపురం విద్యుత్ సబ్‌స్టేషన్‌కు తరలించారు.

ఆలయంలో పూజలు

గోపవరం : మండలంలోని వల్లెరవారిపల్లె గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీలక్ష్మీనరసిం హస్వామి ఆలయంలో ఆషాఢమాసం నాల్గవ శనివారం సందర్భంగా ఘనంగా అభిషేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనం తరం స్వామి, అమ్మవార్లు ప్రత్యేక అలంకరణ విభూది గంధంతో నిజరూప దర్శనంలో భక్తు లకు దర్శనమిచ్చారు. స్థానికులతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకు న్నారు. ఆలయ ప్రధాన అర్చకులు పెంచల య్యస్వామి మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ శ్రావణమాసం మొదటి శనివారం ప్రారంభం అవుతుందని, శ్రావణమాసంలో స్వామివారికి పూజా కార్యక్రమాలు, స్వామి వారి అభిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు.

బీఎల్‌ఓలు అంకితభావంతో పనిచేయాలి

బద్వేలు అర్బన్ : తప్పులు లేని ఓటర్ల జాబితా రూపకల్పనకు బీఎల్‌ఓలు అంకితభావంతో పనిచేయాలని బద్వేలు ఆర్డీఓ ఎ.చంద్రమో హన్ పేర్కొన్నారు. ఆరు రోజుల పాటు జరిగిన బూత్ లెవల్ అధికారుల శిక్షణా కార్యక్రమం ముగింపు సందర్భంగా శనివారం ఆర్డీఓ కార్యా లయ సభా భవనంలో నిర్వహించిన కార్యక్ర మంలో ఆయన మాట్లాడారు. ఓటర్ల జాబితా రూపకల్పన, మార్పులు, చేర్పులపై పూర్తిస్థా యిలో అవగాహన పెంపొందించుకుని ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను అనుసరించాలని బీఎల్‌ఓలకు సూచించారు. అనంతరం శిక్షణలో పాల్గొన్న బీఎల్‌ఓలకు సరి ఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో తహసీ ల్దార్లు ఉదయభాస్కర్‌రాజు, త్రిభువన్‌రెడ్డి, చం ద్రశేఖర్‌రెడ్డి, ఎన్నికల డిప్యూటీ తహసీల్దారు బి.ప్రసన్నలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘన నివాళి

పోరుమామిళ్ల : కవలకుంట్ల పంచాయతీ ఉప సర్పంచ్ మద్దయ్య అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. సమాచారం తెలిసి రాష్ట్ర ప్రభుత్వ మాజీ సలహాదారు నాగార్జునరెడ్డి శనివారం కవలకుంట్ల వెళ్లి మద్దయ్య మృ తదేహం పై పూలమాల వేసి నివాళి అర్పిం చారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ చెన్ను రాజశే ఖర్, అడ్వకేట్ ప్రభాకర్ ఉన్నారు.

నల్ల దుస్తులు ధరించి కార్మికుల నిరసన

ప్రొద్దుటూరు : స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద శనివారం ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎం ప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యం లో కార్మికులు చేస్తున్న సమ్మె 7వ రోజుకు చేరిం ది. ఈ సందర్భంగా ఇంజనీరింగ్, పారిశుద్ధ్య కార్మికులు నల్లదుస్తులు ధరించి నిరసన తెలి పారు. అనంతరం తమ డిమాండ్లను పరిష్క రించాలని మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారె డ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భం గా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని తెలిపారు. సచివాలయ జేఏసీ చైర్మన్ మస్తాన్, కన్వీనర్ కేవీ నాగార్జున, సచివాలయ సిబ్బంది సమ్మెకు మద్దతు తెలిపారు. సీఐటీయూ జిల్లా కార్య దర్శి సత్యనారాయణ, యూనియన్ గౌరవ అధ్యక్షుడు విజయ్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు చంటి, పట్టణ ప్రధాన కార్యదర్శి సాల్మన్, కోశాధికారి రాఘవ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో చండీహోమం

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక వైఎంఆర్ కాలనీ దత్తపీఠంలోని శ్రీ చాముండేశ్వరిదేవి ఆలయంలో శాకంబరి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వేకువజా మున చాముండేశ్వరి అమ్మవారి మూలవిరా ట్‌కు పంచామృతాభిషేకం, గోక్షీరాభిషేకం, కుంకుమార్చనలను నిర్వహించి నూతన పట్టు వస్త్రాలు, వెండికవచాలు, రంగురంగుల పూలతో అలంకరించారు. లోకకల్యాణార్థం గణపతి, నవగ్రహ, రుద్ర, చండీ హోమాలను వేదపండితుల మంత్రోచ్చారణల మధ్యశాస్త్రో క్తంగా నిర్వహించారు. భక్తులు హోమగుండం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పోరెడ్డి నరసిం హారెడ్డి, కుటుంబ సభ్యులు పూజలు చేశారు.

వైఎస్సార్ సీపీ బలోపేతానికి కృషి చేస్తా

– రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి

ఖాజీపేట : మండలంలో వైఎస్సార్ సీపీ బలోపేతా నికి తన వంతు కృషి చేస్తామని కేసీకెనాల్ ప్రాజక్టు కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. రెడ్యం వెంకటసుబ్బారెడ్డికి వైఎస్సార్ సీపీ రాష్ట్రకార్యదర్శిగా పదవి రావడం పట్ల ఆయన సం తోషం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఖాజీపేట బస్టాండ్ కూడలిలో శనివారం పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చి స్వీట్స్ పంచిపెట్టారు. అనంతరం కూడలిలోని మహాత్మాగాంధీ, పొట్టి శ్రీరాముల విగ్ర హాలకు పూల మాల వేసి నివాళి అర్పించారు. మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డికి, ఎంపీ అవినాష్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సమావేశాన్ని జయప్రదం చేయండి

కాశినాయన : మండలంలోని నరసాపురం బీఎన్‌రెడ్డి స్కూల్ ఆవరణలో వైఎస్సార్‌సీపీ మండల సర్వసభ్య సమావేశం ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ హనుమంతురెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ డీసీ గోవింద రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ సర్పంచ్‌లు, ఎంపీటీ సీలు మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, బూత్ కన్వీనర్లు, పార్టీ అభిమానులు సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

హెల్మెట్ తప్పనిసరి

మైదుకూరు : మోటార్ బైక్‌లపై ప్రయాణించే సమయంలో ప్రతి ఒక్కరూ హెల్మెట్‌ను తప్పకుండా పెట్టుకోవాలని మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్ర సాద్ అన్నారు. స్థానిక వీఆర్ కళాశాలలో శనివారం ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తెలుసుకొని పాటించాలన్నారు. ప్రమాద సమయంలో తీవ్ర గాయాలు కాకుండా హెల్మెట్ పెట్టుకోవాలని సూచించారు. కార్యక్రమం లో అర్బన్ సీఐ కె.రమణారెడ్డి, కళాశాల కరస్పాం డెంట్ వెంకటరాముడు పాల్గొన్నారు.

25న మండల సమావేశం

గోపవరం : ఈ నెల 25వ తేదీ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రామనా థరెడ్డి తెలిపారు. ఎంపీపీ ధనలక్ష్మి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి జెడ్పీటీసీతో పాటు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అన్నిశాఖల అధికారులు తప్పక హాజరు కావాలని కోరారు. ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి పనులు, చేపట్టబోయే పనుల ప్రణాళిక లను ఆయాశాఖల అధికారులు నివేదికలతో సమా వేశానికి హాజరు కావాలని ఆయన కోరారు.

యూరియా కోసం రైతుల పడిగాపులు

గోపవరం : మండల వ్యాప్తంగా పంటలు సాగు చేసిన రైతులు యూరియా కోసం పడిగాపులు కాస్తు న్నారు. ప్రస్తుతం మండల వ్యాప్తంగా దాదాపు వెయ్యి ఎకరాలకు పైగా సజ్జ పంటను రైతులు సాగు చేశారు. ప్రస్తుతం వేసిన పంటకు యూరియా అవసరం ఉంది. మొక్కుబడిగానే అధికారులు మం డలానికి అరకొరగా యూరియాను సరఫరా చేస్తు న్నారు. బద్వేలులోని ప్రైవేటు దుకాణాలకు యూరియా కోసం వెళితే కాంప్లెక్స్ ఎరువులు కొం టేనే యూరియా ఇస్తామని డీలర్లు చెప్పడంతో రైతులు కంగుతింటున్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా యూరియా కొరత ఏర్పడింది. ఇప్ప టికైనా సంబంధిత అధికారులు రైతుల అవస రాలను దృష్టిలో ఉంచుకుని యూరియాను సరఫరా చేయాలని మండల రైతులు కోరుతున్నారు.

పరిశుభ్రతకు సహకరించండి

పోరుమామిళ్ల : పోరుమామిళ్ల పంచాయతీ పరిశుభ్ర తకు అందరి సహకారం అవసరమని సర్పంచ్ సుధాకర్, కార్యనిర్వహణాధికారి ఓబులేసు పేర్కొ న్నారు. మూడవ శనివారం సందర్భంగా పట్టణం లోని దుకాణ యజమానులకు కార్యదర్శులు రాధాకృష్ణ, వెంకట్రామిరెడ్డి స్వచ్ఛత విషయమై నోటీసులు ఇచ్చారు. దుకాణాల్లోని వ్యర్థాలు, చెత్త, అట్టపెట్టెలు వీధుల్లో వేయకుండా పంచాయతీ పారి శుద్ధ్య కార్మికులకు ఇవ్వాలన్నారు.

ప్లాస్టిక్ వస్తువులకు స్వస్తి పలకండి



ప్రొద్దుటూరు రూరల్ : ర్యాలీ నిర్వహిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ, వైద్య సిబ్బంది

ప్రొద్దుటూరు రూరల్ : ప్లాస్టిక్ వస్తువులకు స్వస్తి పలికి పర్యావరణాన్ని పరిరక్షించాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ గీత పేర్కొన్నారు. మండలం లోని కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోగల గ్రామాల్లో శనివారం స్వర్ణాంధ్ర– స్వచ్ఛాం ధ్ర కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ప్రజల ఆరోగ్యానికి భద్రత ఉంటుందన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ స్ఫూర్తితో అవసరం లేని ప్లాస్టిక్ వస్తు వుల వినియోగాన్ని ప్రజలు నివారించాలన్నారు. వైద్యాధికారులు, సిబ్బంది, ప్రజలు సమిష్టిగా కాలుష్యాన్ని తగ్గించడమే లక్ష్యంగా ప్రచారం, అవగాహన కార్యక్రమాలను చేపట్టాలన్నారు. అనం తరం అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్ర మంలో కామనూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ హనీఫ్‌బాబా, సీహెచ్‌ఓ కృష్ణమ్మ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, డీపీఎంఓ శ్రీను, హెల్త్ సూపర్‌వైజర్లు వరప్రసాద్, చంద్రకళ, సీని యర్ అసిస్టెంట్లు మధు, ఫార్మాసిస్టు సురేంద్ర తది తరులు పాల్గొన్నారు.

గంబూషియా చేపలు విడుదల

మండలంలోని చెన్నమరాజుపల్లె, అమృతానగర్, కామనూరు, గోపవరం, నరసింహాపురం, కాకిరేని పల్లె, రామేశ్వరం గ్రామాల్లోని నీటి కుంటల్లో, కోనే రుల్లో దోమలు వృద్ధి చెందకుండా గంబూషియా చేపలను శనివారం కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ హనీఫ్ బాబా, మలే రియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు సిబ్బం దిచే వదిలారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్ స్పెక్టర్ నూర్‌బాషా, ఐజయ్య, సీహెచ్‌ఓ గౌతమి, మెర్సీ, ఏఎన్ఎం దీప్తి తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ పొల్యూషన్‌ను అరికట్టాలి

ప్రొద్దుటూరు : ప్లాస్టిక్ పొల్యూషన్‌ను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని జెడ్పీ డిప్యూటీ సీఈఓ సుబ్ర హ్మణ్యం తెలిపారు. శనివారం స్థానిక విజయకు మార్ సర్కిల్ నుంచి రాజీవ్ సర్కిల్ మీదుగా శివాలయం సర్కిల్ వరకు స్వర్ణాంధ్ర– స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూ షన్ అనే నినాదంతో అవగాహన ర్యాలీ నిర్వహించి మానవ హారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను వినియోగించడం వల్ల పర్యావరణానికి తీరని నష్టం కలుగుతోందన్నారు. ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యా మ్నాయ వస్తువులను వినియోగించాలని సూచిం చారు. మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, ఎం పీడీఓ సూర్యనారాయణరెడ్డిలు ప్లాస్టిక్ వస్తువుల వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ సంచులను విక్రయిస్తే కఠిన చర్యలు



ప్లాస్టిక్ నిషేధంపై ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, విద్యార్థులు



చాపాడు : నక్కలదిన్నె పీహెచ్‌సీ పరిధిలో ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

మైదుకూరు : మైదుకూరు మున్సిపాలిటీలో ప్లాస్టిక్ కవర్లను వినియోగించినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. మైదుకూరులో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పిస్తూ అధికా రులు, మెప్మా సిబ్బంది, విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎంపీడీఓ కార్యా లయం నుంచి రాయల కూడలి వరకు ర్యాలి నిర్వ హించిన అనంతరం కమిషనర్ మాట్లాడుతూ మైదుకూరును ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా ప్రక టించడమైనదని పేర్కొన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను ఎవరూ విక్రయించరాదని, విని యోగించరాదని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, ఎంపీడీఓ శ్రీధర్ నాయుడు, మున్సిపల్ మేనేజర్ పరమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి

చాపాడు : ప్లాస్టిక్ వాడకం తగ్గించడం వలన భవిష్యత్తు తరాలకు పర్యావరణ కాపాడుకోవచ్చని వైద్యాధికారులు డాక్టర్ కావ్య మాధురి, డా.ఓబు లేసు పేర్కొన్నారు. మండలంలోని నక్కలదిన్నె లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మూడో శనివారం పురస్కరించుకుని స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం చేపట్టారు. ఆసుపత్రి ప్రాంగ ణంలో ఉండే పిచ్చిమొక్కలు తొలగించి, ప్లాస్టిక్ కవర్లు, వ్యర్థాలు లేకుండా చేశారు. అనంతరం స్వచ్ఛాంధ్ర..స్వర్ణాంధ్రపై ర్యాలీ నిర్వహించి ప్రజ లకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తి గత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి ఎం.రాఘవయ్య, సూపర్‌వైజర్ భవాని, ఏఎన్ఎంలు వనజ, శోభారాణి, ఆరోగ్య మేరి, ఆశా కార్యకర్తలు పోతులూరమ్మ, సావిత్ర తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజం అందరి బాధ్యత



స్వచ్ఛతే లక్ష్యమని ప్రతిజ్ఞ చేస్తున్న ఆర్డీఓ చంద్రమోహన్, అధికారులు

బద్వేలు అర్బన్ : ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని బద్వేలు ఆర్డీఓ ఎ.చం ద్రమోహన్ పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం వివిధ శాఖల అధికారులు, హైస్కూల్ విద్యార్థులతో కలిసి స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుండి నాలుగు రోడ్ల కూడలి మీదుగా ఆర్టీసీ బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ నియంత్రణ ప్రతిపౌరుడు సామాజిక బాధ్యతగా గుర్తించాలని కోరారు. ప్లాస్టిక్ వాడకం వలన పర్యా వరానికి తీవ్రమైన హాని కలుగుతోందని, ఇందు కోసం ప్రతిఒక్కరు పర్యావరణహితమైన గుడ్డ, నార సంచులను వినియోగించాలని కోరారు. అలాగే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులను దూరం చేయవచ్చని తెలిపారు. అనంతరం స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్ర మంలో డివిజనల్ అభివృద్ధి అధికారి వి.వి.శే షయ్య, తహసీల్దారు ఉదయభాస్కర్‌రాజు, మున్సిపల్ కమిషనర్ వి.వి.నరసింహారెడ్డి, అర్బన్ సీఐ రాజగోపాల్, ఎక్సైజ్ సీఐ సీతారామిరెడ్డి, పశు సంవర్ధకశాఖ ఏడీఏ నాగభూషణం, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు జి.వి.సుబ్బారెడ్డి, సామా జిక కార్యకర్త పెద్దిరెడ్డిసతీష్‌రెడ్డి, ఆయాశాఖల అధి కారులు, సచివాలయ, మెప్మా సిబ్బంది, ఉపాధ్యా యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.